File No.AGRI-EST/41/2017-A SUPDT-AGRI-WG

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వ్యవసాయశాఖ

జాయింట్ కలెక్టర్ మరియు అదనపు మేజిస్ట్రేట్, పశ్చిమ గోదావరి జిల్లా

చైర్మన్ సెలక్షన్ కమిటీ బహుళ ప్రయోజన విస్తరణ అధికారుల నియామకం

లేఖ నెం/ఎ3/1899/2014 తేది: 15-11-2017

బహుళ ప్రయోజన విస్తరణ అధికారులు(MPEO) కాంట్రాక్టు పద్ధతిలో నియమించుటకు

# నియామకపు ఉద్యోగ ప్రకటన

వ్యవసాయ సంచాలకులు, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారి మెమో నెం. Ext/19/2016 తేది.09-08-2017 లో తెలియజేయబడిన నిబంధనల ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లాలో బహుళ ప్రయోజన విస్తరణ అధికారులు(MPEOs) **14** బ్యాక్ లాగ్ పోస్టులు కాంట్రాక్టు పద్ధతిపై రిజర్వేషన్ రూల్స్ మరియు రోస్టర్ పద్ధతిపై నియమించుటకు దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.

## నియామకపు నిబంధనలు:

1)విద్యార్హత:- ఈ క్రింది వానిలో ఏదైనా ఒకటి ఉత్తీర్ణత పొందవలెను

ఎ) కేటగిరి-•I:-• B.Sc (Ag) / B.Sc (Hort)/B.Sc (Dry Land Agriculture )

బి) కేటగిరి-•II-:-• అగ్రికల్చర్ పాలిటెక్నిక్ డిప్లొమా/ డిప్లొమా ఇన్ సీడ్ టెక్నాలజీ/ ప్లాంట్ ప్రొటెక్షన్/ఆర్గానిక్ ఫార్మింగ్ ( ఆచార్య N.G.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయములో గుర్తింపు పొందియుండవలెను.)

సి) కేటగిరి-•III-:-• డిప్లొమా –ఇన్ –హార్టికల్చర్

డి) కేటగిరి-•VI-:-• B.Sc (BZC)/వృక్ష శాస్త్రంలో ప్రావీణ్యం కల్గిన సైన్సు పట్టభద్రులు

పై తెలిపిన క్రమములో కేటగిరీ వారిగా నియామకానికి ప్రావీణ్యత ఇవ్వబడును. అనగా కేటగిరీ – 1 నందు రిజర్వేషన్ రూల్స్ ను అనుసరిస్తూ నియామకము ప్రారంభించబడి అభ్యర్ధులు లేనిచో కేటగిరీ – 2 లోని అభ్యర్ధులతో నియమించబడును. అదే విధముగా కేటగిరి - 2 లోను అభ్యర్ధులు లేనిచో కేటగిరీ- 3 నకు తరువాత కేటగిరి – 4 నకు ప్రాధాన్యత ఇవ్వబడును.

2. వయస్సు:- 01-07-2017 నాటికి 18 సంవత్సరాలు నిండి గరిష్ఠ వయో పరిమితి 40 సంవత్సరముల లోపుకల్గియుండవలెను. యస్సీ, ఎస్టీ మరియు బిసి అభ్యర్ధులకు 05 సంవత్సరములు మరియు వికలాంగుల అభ్యర్ధులకు 10 సంవత్సరములు వయో సడలింపు కల్పించబడును.

3. వయస్సు:- నెలకు రూ.12000/- కన్సాలిడేటెడ్ పద్ధతిపై ఇవ్వబడును.

4. స్థానికత(నేటివిటి):- అభ్యర్ధుల స్థానికతను నిర్ధారించుటకు గాను 4వ తరగతి నుండి 10 తరగతి వరకు చదివిన స్టడీ సర్టిఫికెట్లు కాపీలు తప్పనిసరిగా జతపరచవలెను. దీనితో పాటుగా సంబంధిత తాహాశీల్దారు వారు జారీ చేసిన నేటివిటి సర్టిఫికేట్ కాపీని జత చేయవలెను.

5. కుల ధృవీకరణ:- సంభందిత తాహాశీల్దారు వారు జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం జత చేయవలెను.

(త్రిప్పిచూడుము)

6. ఎంపిక విధానము:- i. ఈ రిక్రూట్ మెంట్ నందు ఎంపిక 80% విద్యార్హత ప్రతిభ ఆధారికంగా మరియు 20% ఇంటర్వ్యూ ఆధారికంగా జరుపబడును.

ii. ఈ రిక్రూట్ మెంట్ నందు కాంట్రాక్టు పద్ధతిపై నియమించబడిన MPEO లకు తమ నియామకాన్ని క్రమబద్ధం నిమిత్తంఎట్టి హక్కును కలిగియుండరు. ఏ సమయములోనైనా వీరిని సర్వీసు నుండి తొలగించే పూర్తి అధికారాలు నియామకపు అధికారికి కలవు.

7. దరఖాస్తు విధానము:- పై నిబంధనలకు లోబడి ఆసక్తి కలిగిన అభ్యర్ధులు వారి దరఖాస్తులను సంభందిత సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలను అటెస్టేషన్ చేయించి జత చేసి **30-11-2017** సాయంత్రం 5 గంటల లోపు వ్యవసాయ సంయుక్త సందాలకులు, ఐ.ఎ.డి.పి హాలు క్యాంపస్, నరసింహారావుపేట. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా –534 006 నకు నేరుగా లేదా పోస్ట్ ద్వారా గాని చేరునట్లు పంపగలరు. గడువు దాటిన తరువాత వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవు మరియు తపాలాశాఖ వారి జాప్యమునకు ఈ కార్యాలయము బాధ్యత వహించదు. అసంపూర్తి సమాదారం కలిగిన దరఖాస్తులు పరిగణలోనికి తీసుకోనబడవు ఈ విషయమై ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములకు తావు లేదు. నిర్దిష్ట బయోడేటా ఫారము www.westgodavari.org నందు లేదా ఈ కార్యాలయము నుండి నేరుగా పొందగలరు.

గమనిక:- పై రిక్రూట్ మెంట్ నకు సంభందించి ఏదైన మార్పులు, చేర్పులు లేదా నిలిపి వేయుటకు సెలక్షన్ కమిటీకి పూర్తి అధికారము కలదు.

జాయింట్ కలెక్టర్ మరియు
M.P.E.O.సెలెక్షన్ కమిటీ చైర్మన్
పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు

Signature valid

Digitally signed by Pulipati Koteswara Rao
Date: 2017.11.15 09:16:31 IST
Reason: Approved